# జీసస్ ఆశీసులతో ప్రజలు సంతోషంగా ఉండాలి - ఎంపీ వేమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** కరుణ, క్షమ, ప్రేమ, సహనం, దయాగుణం ప్రజలకు ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నత విలువలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అన్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బాధల్ని ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో భాగం పంచుకుని ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కష్టంలోనే విజ్ఞానం వికసిస్తుందన్న సందేశాన్ని ఇచ్చి అందరినీ సన్మార్గం వైపు నడిపించారని చెప్పారు. సాటి మనిషికి చేతనైనంత సాయం, పొరుగువారిపై ప్రేమ, ప్రతికార్యంలోనూ త్యాగం ఆయన చూపిన బాట అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు బాటలో పయనించి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని, ఆయన కృప, కరుణ అందరిపై ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.


# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 25, డిసెంబరు -2024 4 పేజీలు


## చారిత్రాత్మక ఘట్టానికి నాంది పలుకుదాం

**విశాలాంధ్ర -కావలి :** ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, అల్లూరు ప్రతిష్ట ఇనుమడింపచేసేలా కార్యక్రమం చేపట్టాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడించారు. అల్లూరు తిరునాళ్ళ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా చరిత్రను తిరగరాసే విధంగా అల్లూరు తిరునాళ్ళను నిర్వహించి చారిత్రాత్మక ఘట్టానికి నాంది పలుకుదామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కోరారు. డిసెంబర్ 31వ తేదీన అల్లూరులో నిర్వహించనున్న పోలేరమ్మ, గంగమ్మ, కలుగోలమ్మ తిరునాళ్ల ఏర్పాట్లపై కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పి శ్రీధర్ తో పాటు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరునాళ్ళ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు, ఆలయంలో నిర్వ హించే కార్యక్రమాలు, బయట చేపట్టే కార్యక్రమాలకు సంబందించిన సమయాలతో కూడిన ప్రోగ్రాం


2


# ఇంటి స్థలాల కోసం కలెక్టరేట్ ఎదుట కదం తొక్కిన మహిళా లోకం

- గృహ నిర్మాణాలకు రూ. 5 లక్షలుమంజూరు చేయాలి
- కలెక్టరేట్ ఎదుట ఏపీ మహిళా సమాఖ్య ఆందోళన
- ఆందోళనకు అనుమతించని పోలీసులు
- మహిళలు, పోలీసుల మధ్య వాగ్వాదం
- ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- సిపిఐ నగరకార్యదర్శి అరిగెల శాయి డిమాండ్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** సిపిఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు నెల్లూరు నగర సమితి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇల్లులేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, గృహ నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జోరు వానను సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అంతకు ముందు సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు వందలాది మంది మహిళలు స్వచ్ఛందంగా తమ చిన్న పిల్లలతోర్యాలీలో పాల్గొన్నారు. తొలుత ర్యాలీగా వెళ్ళినటువంటి వారిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీసులు అనుమతించక పోవడంతో కొంత వాగ్వివాదం జరిగింది.సిపిఐనగర కార్యదర్శి సాయి పోలీసులతో మేము ఇక్కడ నుంచి కదిలేది లేదు. జాయింట్ కలెక్టర్ మా దగ్గరికి రావాలా అని గట్టిగా డిమాండ్ చేశారు. జాయింట్ కలెక్టర్ తన ముఖ్యమైన సమావేశంలో ఉన్నందున డిఆర్ఓను పంపుతానని తెలియ జేశారు. నిరసన కార్యక్రమం వద్దకు డిఆర్ఓ నేరుగా వచ్చి అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలు అన్నిటినీ పరిశీలించి అర్హత గల వారి అందరికీ ప్రభుత్వాన్ని సూచనల ప్రకారం ఇంటి ఎలివేషన్ స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ రెండు సెంట్లు స్థలం ఇచ్చి, గృహ నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయల మంజూరుచేయాలని, డిమాండ్ చేశారు. అర్హులైనటువంటి దాదాపు300 మందికి పైగా మహిళలతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అర్జీలు జిల్లారెవెన్యూ అధికారికి అందజేశామన్నారు. అధిక సంఖ్యలో మహిళలు ఉండడంతో డిఆర్ఓ నేరుగా క్రిందికి వచ్చి మహిళలకు హామీ ఇవ్వడం పట్లవారికి సిపిఐ నగర సమితి తరపున అభివందనాలు తెలియజేశారు. నెల్లూరు నగరంలో అనేకమంది రోజువారి కూలీలు,నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డుదారులు సొంత ఇల్లు లేక బాడుగిళ్లలో నివసిస్తూ వచ్చే చాలీచాలని కూలీ డబ్బుల్లో నుంచి


2


# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### అధికారులు, వార్డు సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### మున్సిపల్ అధికారులతో సమీక్షలో ఇంటూరి

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** కందుకూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మునిసిపల్ అధికారులు, సిబ్బందితో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డు సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని సూచించారు.వార్డుల్లో మౌలిక వసతులైన నూతన రోడ్లు కాలువల కొరకు అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. వీధి దీపాల నిర్వహణ,పారిశుధ్య పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయటంలో అలసత్వం వహించవద్దని,సచివాలయాలకు వచ్చే అర్జీలను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయుటకు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, మున్సిపల్ డిఈ గణపతి, సిబ్బంది వార్డు సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు..

# ఏపీ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణాల పూర్తికి కృషి

### రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ వెల్లడి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ఏపీ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహా దారు ఎం.ఎ. షరీఫ్ తెలిపారు. మంగళవారం నెల్లూరురూరల్ మండలం అక్కచెరువుపాడులోని ఏపీ మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను మైనార్టీ సంక్షేమఅధికారులతో కలిసి ఆయన సందర్శించారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన షరీఫ్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిపోయిన మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహం, ఉపాధ్యాయుల క్వార్టర్స్, విద్యార్థుల భోజన శాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకు న్నారు. గురుకుల పాఠశాలలో తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. భోజనం బాగుందా, పాఠాలు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. భోజన శాలలో ఆహార పదార్థాల తయారీని ప్రశ్నించారు.ఈ సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ గతంలో 12 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశా లలను మంజూరుచేసిందన్నారు. అయితేగతప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఈ పాఠశాల భవనం పూర్తి కాలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ 15 కోట్లతో మంజూరు చేసిన ఈ గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసినట్లు చెప్పారు. త్వరలోనే పెండిరగ్‌లోని అన్ని భవన, నిర్మాణాలను పూర్తి చేసి అన్ని వసతులతో గురుకుల పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని షరీఫ్ చెప్పారు. ప్రస్తుతం 260 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఈ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు ఒక్కొక్క తరగతికి 80మంది విద్యార్థులను చేర్చుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, ఆ మేరకు పూర్తిస్థాయిలో విద్యార్థులు చేరేలా అన్ని వసతులు సమకూరుస్తామన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న షరీఫ్ అంచెలంచెలుగా ఈ పాఠశాలను ఉన్నతస్థాయి విద్యా సంస్థగా అభివృద్ధి చేస్తామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరుమాసాలే అవుతుందని, ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీని తమ సీఎం నెరవేర్చేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మైనార్టీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనపై దృష్టి పెట్టండి.


2

# కదం తొక్కిన మహిళా లోకం

(మొదటి పేజీ తరువాయి)

అధిక మొత్తం ఇంటి బాడుగులకు వెచ్చిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో భాగంగా డిమాండ్లను అమలు చేయాలన్నారు. స్థానిక సచివాలయంలో నివేశస్థలం,ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులైనపేదల వెళితే,వారు సరైన జవాబు చెప్పడంల లేదని, ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. అధికారుల తీరుతో ప్రభుత్వానికి, ముఖ్య మంత్రికి అపనిందలు తీసుకు వస్తున్నారన్నారు. జిల్లాస్థాయి అధికారి డిఆర్వో ద్వారా ఇక్కడికి వచ్చినటువంటి మహిళలందరూ అర్హతల ఆధారంగా అర్జీలు సమర్పించామని తెలిపారు. అధి కారులు మేము ఇచ్చిన అర్జీలను పరిశీలించి అర్హులైన వారందరికీ నివేశస్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అధికారులు ఇచ్చిన గడువు తర్వాత నేరుగా అర్హులైన నిరుపేదలు వారి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందో ళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు, రైతుసంఘం అధ్యక్షులు శాన్వాజ్, ఏఐటియుసి జిల్లాఅధ్యక్షులు పి.జిలానిఖాన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు,వనజమ్మ,సోఫియా,సాయిలత, సిపిఐ నగర సమితి సభ్యులు ప్రత్యూష్, రేవంత్, అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వినియోగదారులకు హక్కులపై అవగాహన : జాయింట్ కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగామంగళవారం కలెక్టరేట్లోని డిఆర్డిఎ సమావేశంహాల్లోప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి శేఖర్తో కలసి వినియోగదారుల హక్కుల గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ నగదుబహుమతులుఅందజేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవం నకు "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు డిజిటల్ సౌలభ్యం" అనే ఇతివృత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మొబైల్ లో చెల్లింపుల యాప్ లను ఉపయోగించుకునే విధంలో 2 లేదా 3 అంచెల బలమైన, ప్రత్యేకమైన పాస్ వర్డ్ ను పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ఉచితంగా అందజేసే వై ఫై ద్వారా ఆన్లైన్ కొనుగోళ్లు, చెల్లింపుల యాప్‌లను ఉపయోగించడం శ్రేయస్కరం కాదన్నారు. అదేవిధంగా ఈ కామర్స్ మోసాలు గురించి కనీస అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. అతి తక్కువ ధర కే వస్తువులు లభ్యమన్న ఈ కామర్స్ వెబ్ సైట్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి శేఖర్ మాట్లాడుతూ వినియోగదారులకు సేవాలోపం జరిగితే కేసు వేయవచ్చుననే అవగాహన ముఖ్యమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నప్పటికీ, సమాజంలో సరైన అవగాహన తోనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకట రమణ, జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాసులు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, తునికలు కొలతలు శాఖ డిప్యూటీ కొంట్రోలర్ ఐజాక్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కీర్తి, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న విద్యుత్ చార్జీలపై పోరుబాటు వైసీపీ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** విద్యుత్ చార్జీల పెరుగుదలకు నిరసనగా ఈనెల 27న వైసీపీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో పోరుబాటకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఇష్టారాజ్యంగా విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నారని విమర్శించారు. నెల్లూరు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరుభాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్రెడ్డితదితరులుపాల్గొన్నారు.

## చారిత్రాత్మక ఘట్టానికి నాంది పలుకుదాం

(మొదటి పేజీ తరువాయి)

చార్ట్, రూట్ మ్యాప్ తయారు చేసి అధికారులు అందరికీ అందజేసి సమన్వయంతో పని చేయాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు వాలంటీర్ లను ఏర్పాటు చేసుకొని వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంబందిత అధికారులు ఎప్పటికప్పుడు ఉత్సవ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అగ్నిమాపక, పోలీస్, విద్యుత్, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరునాళ్లలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అల్లూరు ప్రతిష్టను ఇనుమడింప చేసేలా, అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించేలా కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.

## పాఠశాల భవన నిర్మాణాల పూర్తికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

**వక్ఫ్ బోర్డుఅధికారులతో సమీక్షా సమావేశం:** నెల్లూరు జిల్లా పరిధిలో వున్న వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ అధికారులకు సూచించారు. నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మైనారిటీ సంక్షేమ, మైనార్టీ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. యువతకు శిక్షణ ఇచ్చి పీఎంఈజీపి రుణాలను మంజూరు చేసి చిన్న చిన్న పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలన్నారు. పరిశ్రమల శాఖ జిఎంతో సమన్వయం చేసుకుని యువతకు శిక్షణ ఇచ్చి రుణాలు మంజూరు చేయించాలని సూచించారు. అలాగే అన్యాక్రాం తమైన వక్ఫ్‌బోర్డు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయా లన్నారు. ఉర్దూ పాఠశాలల్లో విద్యాబోధన, వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ కుదావన్ మాట్లాడుతూ జిల్లాలో 30 మండలాల్లో 2383 ఎకరాల భూమి వక్ఫ్‌బోర్డుకు చెందినది కాగా, 520 ఎకరాలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పరిధిలో వుందని, మిగిలిన భూమి కోర్టు కేసులు, ఆక్రమణల్లో వున్నట్లు చెప్పారు. ఇటీవల కలెక్టరు ఆదేశాలతో ఉలవపాడు మండలం కె.రాజుపాలెంలో 39 ఎకరాల భూమిని స్వాధీనంచేసుకున్నా మని, వలేటివారిపాలెంలో 27 ఎకరాల భూమిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 79 ఉర్దూ పాఠశాలల్లో 280మంది ఉపాధ్యాయులు పనిచేస్తు న్నారని, 3500మంది విద్యార్థులు ఉర్దూ అభ్యసిస్తున్నట్లు ఉర్దూ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఖాజా మొహిద్దీన్ తెలిపారు. 3 ఉర్దూ అకాడమీలు ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శ్రీనివాసరావు, మైనార్టీ కార్పొరేషన్ ఈడి హైఫా, వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ కుదావన్, ఉర్దూ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఖాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో ఆకట్టుకున్న"సెమీ క్రిస్మస్" వేడుకలు...

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :**స్థానిక పామూరు రోడ్‌లోగల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు మంగళవారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాల,బాలికలు క్రిస్మస్ తాత,తదితర వేషధారణలతో అలరించారు.అనంతరం ఉల్లాసంగా నృత్యాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ..ప్రేమ,సోదరభావం,సామరస్యమే క్రీస్తు బోధనల సారమని, తోటి వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని భావనను అందరూ అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఫాదర్ బాల సుందరం ఏసుక్రీస్తు బోధనలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవ్‌భారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబయి 400015. మహారాష్ట్ర. CIN No.: U65922MH2005PLC272501

**సెక్యూరిటైజేషన్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

ఏదైతే, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, దీని హెడ్ ఆఫీసు ముంబయి ద్వారా, దిగువ రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, విహెచ్ఎఫ్‌సిఎల్ నుండి వారిచే పొందిన రుణ సదుపయాలను అసలు మరియు వడ్డీలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టైచెంది మరియు సదరు సదుపాయం నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా మారినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారు గతంలో తెలిపిన వారి చిరునామాలకు నోటీసు జారీచేయబడినది, అయితే అది వెనుదిరిగినది మరియు దానికి సంబంధించిన బహిరంగ ప్రకటన రూపేన ఇందుమూలంగా మీకు తెలియజేయబడుచున్నది.

| రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు& రుణ ఖాతా నెం: | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది& సమయం | తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|
| పులి బలరామి రెడ్డి (దరఖాస్తుదారు), పులి సుభాషిణి (సహ-రుణగ్రహీత), పులి హనుమంత రెడ్డి (హామీదారు) LP0000000110149 | 11 నవంబర్, 2024 07 నవంబర్, 2024 నాటికి రూ.8,11,551/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు. | సర్వే నెం.306, అసిస్ట్ నెం.2564 జీర్రవారిపాలెం గ్రామం, కలిగిరి జీ పి, కలిగిరి మండలం, నెల్లూరు, కలిగిరి, నెల్లూరు, కలిగిరి మండలం, ఆంధ్రప్రదేశ్-524224, మొత్తం విస్తీర్ణం 3560 చ.అ.లు. ఉత్తరం: పి.అంకిరెడ్డి ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్, తూర్పు: సిమెంట్ రోడ్, పడమర: ఏ మహేంద్ర ఇల్లు. |
| షేక్ హబీబ్ బాషా (దరఖాస్తుదారు), షేక్ ఇంతియాజ్ (సహ-రుణగ్రహీత) LP0000000113348 | 11 నవంబర్, 2024 07 నవంబర్, 2024 నాటికి రూ.10,03,160/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు. | సర్వే నెం.531/బి, అసిస్ట్ నెం.8730, కట్టుబడిపాలెం గ్రామం, వావీరు మజరా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ, బుచ్చిరెడ్డిపాలెం, ఆంధ్ర ప్రదేశ్-524305, విస్తీర్ణం 20 అంకణాలు మరియు 160 చ.గజాల స్థలం మరియు దానిలో 420 చ.అ.ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. ఉత్తరం: షేక్ ఇమామ్ సాహెబ్ మరియు ఎస్‌కె ఖైరున్నీసా యొక్క ఇల్లు మరియు స్థలం, దక్షిణం: షేక్ ఖాదర్ బాషా ఇల్లు మరియు స్థలం, తూర్పు: షేక్ ఖైరున్నీసా స్థలం మరియు పశువుల షెడ్, పడమర: చెన్నూరు రోడ్. |
| గుద్లూరి వీరబ్రహ్మం (మరణించినప్పటి నుండి) చట్టపరమైన వారసులందరికీ (దరఖాస్తుదారు), గుద్లూరి కోటేశ్వరమ్మ భార్య లేట్ శ్రీ.గుద్లూరి వీరబ్రహ్మం (సహ-దరఖాస్తుదారు) లేట్ శ్రీ.గుద్లూరి వీరబ్రహ్మం (సహ-దరఖాస్తుదారు)యొక్క వారసులు మరియు వీర కుమారి తండ్రి లేట్ శ్రీ.గుద్లూరి (మరణించినప్పటి నుండి) కుతూరు మరియు చట్టబద్ధ వారసులు, పసజ హిందూ తండ్రి లేట్ శ్రీ.గుద్లూరి (మరణించినప్పటి నుండి) కుతూరు మరియుయొక్క చట్టబద్ధ వారసులు LP0000000075905 | 29 నవంబర్, 2024 27 నవంబర్, 2024 నాటికి రూ.6,87,162/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు. | సర్వే నెం.124-24, తూర్పు జంగాలపల్లి గ్రామం, సెట్టిపాలెం, గ్రామ పంచాయతీ, కొండాపురం, మండలం కొండాపురం, సెట్టిపాలెం గ్రామ పంచాయతీ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524239, స్థల విస్తీర్ణం 629.2చ.గ.లు మరియు ప్లింత్ ఏరియా394 చ.అ.లు. ఉత్తరం: ఏటూరి పెద్ద కోటయ్య ఇల్లు, దక్షిణం: ముత్యాల బాలయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: తడకలూరు వీరయ్య ఇల్లు. |
| మల్లికార్జున మదనంబేదు (మరణించినప్పటి నుండి) చట్టపరమైన వారసులందరికీ (దరఖాస్తుదారు), సుమతి భార్య మరియు శ్రీ.మల్లికార్జున మదనంబేదు (మరణించినప్పటి నుండి) యొక్క చట్టపరమైన వారసుడు, విజయకృష్ణ మదనంబేదు కొడుకు శ్రీ లేట్ మల్లికార్జున మదనంబేదు(మరణించినప్పటి నుండి) యొక్క చట్టబద్ధ వారసులు, జయప్రకాష్ కుమారుడు మరియు శ్రీ మల్లికార్జున మదనంబేదు (మరణించినప్పటి నుండి) యొక్క చట్టబద్ధ వారసులు, నిరంజన్ కుమార్ తండ్రి శ్రీ మల్లికార్జున మదనంబేదు (మరణించినప్పటి నుండి) యొక్క కుమారుడు మరియు చట్టబద్ధ వారసులు LP0000000009890 | 29 నవంబర్, 2024 27 నవంబర్, 2024 నాటికి రూ.6,10,581/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు. | సర్వే నెం.279, డోర్ నెం.27-148/140 (పత్రం ప్రకారం సమీపంలో) మరియు 20-189 (బావి), జెట్టిపాలెంవీధి, మాసాపేట వెంకటగిరి, మున్సిపాలిటీ ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, వెంకటగిరి, ఆంధ్రప్రదేశ్-524132, విస్తీర్ణం 456 చ.అ.లు లేదా 50.66 చ. గజాలు. ఉత్తరం: నా మరొక స్వంత ఆస్తి మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: ఈ ఇల్లు మరియు మదనంబేదు గురునాథం మధ్య ఉమ్మడి గోడ, తూర్పు: మదనంబేదు మల్లికార్జున ఇల్లు, పడమర: వీధి |

నోటీసు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎవరైతే వర్తించుదురో), ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన పక్షంలో, ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.
సదరు నోటీసు సెక్షన్ 13(13) క్రింద కూడా ఇవ్వబడినదని దయచేసి గమనించగలరు మరియు రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు సదరు తాకట్టు ఆస్తిని విక్రయం/లీజు/బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 25.12.2024
ప్రదేశం: నెల్లూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

# క్రిస్మస్ పండుగకు చర్చిల ముస్తాబు

**విశాలాంధ్ర -మనుబోలు:** క్రిస్మస్ సందర్భంగా మనుబోలు మండల వ్యాప్తంగా చర్చిలు ముస్తాబైనాయి క్రైస్తవ సోదరులు ఏకైక పండగ అయిన క్రిస్మస్ పండగ బుధవారం కావడంతో చర్చిల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ప్రీ క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మనుబోల్లోని కోదండరాంపురం చెర్చి అంబేద్కర్ నగర్లో చర్చిలో వద్ద పండుగ వాతావరణం నెలకొంది. చెర్చిలను విద్యుత్ దీపాలతో శోభాయకరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా ముందస్తు ప్రార్థనలు చర్చిలో చేశారు. మండలంలోని బద్దెవోలు, మడమనూరు, కొమ్మలపూడి ,గురువిందపూడి, కాగితాలపూరు, తదితర గ్రామాల్లో చర్చిలను ముస్తాబు చేశారు. క్రైస్తవ సోదరుల నివాసాల వద్ద ప్రత్యేక అలంకరణతో కళకళలాడాయి.

## క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు : ఆదాల

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ కుటుంబ సభ్యులకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని తెలిపారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# చర్చిలకు స్వీట్ బాక్సులు పంపిణీ

**విశాలాంధ్ర-ఉదయగిరి :** మండలంలోని 33 చర్చి లకు క్రిస్టమస్ పండుగ ను పురస్కరించుకొని మం గళవారం క్రైస్తవ సోదర సోదరీమణులకు స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలి పారు. మండలంలోని చర్చిలకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం మండలం కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరు ఆ ఏసుప్రభుని ప్రార్థించాలని కోరారు. నియోజకవర్గానికి శాశ్విత ఎమ్మెల్యేగా నిలిచి పోవాలని మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి కాకర్లతోనే సాధ్యమని అన్నారు ఈ కార్య క్రమంలో బొజ్జ నరసింహులు ఎస్సీ సెల్ నల్లిపోగు రాజా కాంసా సుబ్బారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జి సి రమణారెడ్డి తెదేపా నేత షేక్ ఖాన్సా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త రహిత కావలిని సాధిద్దాం : 4వ వార్డులో కమీషనర్

**విశాలాంధ్ర -కావలి :**కావలిని చెత్త రహిత పట్టణంగా, పరిశుభ్రత కు మారు పేరు గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పిలుపు ఇచ్చారు. నాలుగవ వార్డు లోని అయిదు లాంతర్ల కూడలిలో చెత్త కేంద్రంగా ఉన్న కూడలిలో తులసి మాత కోటలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడంటే అక్కడ చెత్తను వేయకుండా పవిత్రతతకు మారు పేరైన తులసి కోటలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చేస్తున్న కృషికి ప్రజల నుంచి సహకారం లభిస్తోందని తెలిపారు.నాలుగవ వార్డు తెలుగు దేశం ఇన్చార్జి సోమిశెట్టి ఉమామహేశ్వరరావు, తెలుగు మహిళా నేత అరుణ ప్రియ దంపతుల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర, శ్రీ కృష్ణ, తులసీ మాత పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి ఉమా మాట్లాడుతూ శాసనసభ్యులు కృష్ణారెడ్డి సూచనలతో వార్డు లో ప్రజల మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు పరిశుభ్రత లో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. నాలుగవ వార్డు ప్రారంభం లో కమీషనర్ శ్రావణ్ కుమార్ చొరవతో మంచి వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు ఇన్చార్జి కమల్ కుమార్, నాగసూరి సురేష్, కృష్ణ , 35 వార్డు ఇన్చార్జి తుళ్ళూరు శ్రీను, ఉప్పాల శీనయ్య, శివ, బి.సి ఐక్యతా భవన్ ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద్ రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం :ఎమ్మెల్యే ఇంటూరి

### 13 మంది లబ్ధిదారులకు రూ.7,63,731 చెక్కుల పంపిణీ

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 13 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజల వరం లాంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పేదల ఆరోగ్యం విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ సారధ్యంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు.. వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ఎంత మొత్తంలో ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.పేదల వైద్యం కోసం అందిస్తున్న నిధులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలిలా వున్నాయి. గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామం కాకర్ల నాగరత్నమ్మకు రూ.87226, గుడ్లూరు మండలం గుండ్లపాలెం ప్రిగిలి శ్రీలక్ష్మికి రూ.20000. గుడ్లూరు గ్రామం తాని కొండ సింగమ్మకు రూ.65000,గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం యనమలమంద వెంకటరమణయ్యకు రూ.119704, గుడ్లూరు మండలం, పూరేటిపల్లి గ్రామం నూకల వెంకటేశ్వర్లుకు రూ. 81637, కందుకూరు మండలం కోవూరు గ్రామం గుంటూరు జయమ్మ రూ. 162000, కందుకూరు మండలం బలిజిపాలెం తోకల కామేశ్వరి రూ.37378, కందుకూరు పట్టణం జనార్ధన కాలనీ మల్లిబోయిన సునీత రూ.20000, కందుకూరు పట్టణం శామీరపాలెం గ్రామం సోమినేని సునీత రూ. 23400, లింగసముద్రం గ్రామం పల్లాపు అంకమ్మకు రూ.30786, లింగసముద్రం గ్రామం దేవకి హరినాథ్ బాబు కు రూ. 8100లు అందజేశారు. వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామం గద్దె ఆదెయ్య రూ. 10000, వలేటివారిపాలెం మండలం నలదలపూరు గ్రామం కోలా సుబ్బారావు రూ.25600, మొత్తం 13 మందికి కలిపి రూ.7,63,731 ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తల్లపనేని రవీంద్రబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, ఏకాంబరం వెంకటరావు, సాదు వేణు, ముప్పరాజు కృష్ణారావు, షేక్ షరీఫ్, నాయకులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్-2025 ఆవిష్కరణ"

**విశాలాంధ్ర-కావలి :** కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ లో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రముఖ దర్శకులు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యామ్ బెనగల్ మృతికి, తబలా విద్వాంసులు జాకీర్ హుస్సేన్ మృతికి సంతాపం ప్రకటించారు. కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక క్యాలెండర్లను ప్రముఖ డాక్టర్ బెజవాడ. రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జె.వి.వి. గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒకవైపు సైన్సు అభివృద్ధి చెందుతుంటే మరోవైపు మూఢనమ్మకాలు పెచ్చరిల్లుతున్నాయని, కావున ప్రజలు, విద్యార్థులు సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలుటకు నడుంబించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సామాజిక రుగ్మతులైన బాల్యవివాహాలు, మాదకద్రవ్యాలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ చుట్టూ ఉన్న పర్యావరణమును పరిరక్షించుకుంటూ భావితరాల వారికి ఆరోగ్యవంతమైన సమాజం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి.సుబ్బారామశర్మ, జె.వి.వి.జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి. కళ్యాణి, కావలి పట్టణ జె.వి.వి. ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, కందికట్టు. నారాయణ, సహాయ కార్యదర్శులు సి. శారద, బండికోటి. చలపతిరావు, కార్యవర్గ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, మొగిలిశెట్టి. జమున, అమిరిశెట్టి. హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నలంద సిబిఎస్ఈలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర -కావలి :**పట్టణంలోని గాయత్రి నగర్లో ఉన్న నలంద సిబిఎస్ఈ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ చాల ప్రత్యేకతను సంతరించుకుంది. కొందరు విద్యార్థులు క్రిస్మస్ వేషధారణలతో అలరించగా మరికొందరు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అల్లరించారు. అలానే వేషధారణలలో అలరించిన విద్యార్థులకు ప్రధానో పాధ్యాయలు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి పాడేటి ఐజాక్ వర్జిల్ యేసు క్రీస్తు జీవిత చరిత్రను విద్యార్థులకు చాలా చక్కగా తెలిపారు. నలంద విద్యాసంస్థల ఎండి మజహర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ యేసుక్రీస్తు జన్మదినం పురష్కరించుకొని జరుపుకుంటారన్నారు. అలానే జీసస్ క్రీస్తు గురించి క్రైస్తవ మత గ్రంథమైన బైబిల్ గొప్పదనం గురించి వివరించారు.

## నాయుడుపాలెం చెరువులో చేపల పెంచేందుకు వేలంపాట

**విశాలాంధ్ర-గుడ్లూరు :** మండలంలోని నాయుడుపాలెం గ్రామపంచాయతీలోని పాత చెరువు, కుంటి చెరువులలో చేపలు పెంచేందుకు 01-07-2024 నుండి 30-06-2025 వరకు ( ఒక సంవత్సర కాలం వరకు మాత్రమే ) వేలం పాట నిర్వహిస్తారు. 2025 జనవరి 2వ తేదీన గురువారం ఉదయం 11:00 గంటలకు నాయుడుపాలెం గ్రామ సచివాలయంలో వేలం నిర్వహిస్తారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.5000 ధరావత్తు చెల్లించాల్సి వుంటుంది. వేలంలో పాల్గొన్న హెచ్చుపాట దారునకు చెరువులో చేపలు పెంచుకొనుటకు అనుమతించబడును. వివరాలకు నాయుడుపాలెం గ్రామ పంచాయతీలోని గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి పి.రమేష్ బాబు సంప్రదించవచ్చునని ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు : గాలి

**విశాలాంధ్ర-మనుబోలు :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ కుటుంబ సభ్యులకు సర్వేపల్లి నియోజకవర్గం మార్కెటింగ్, మనుబోలు మండల టిడిపి కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని తెలిపారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని గాలి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం :**కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలోని వలేటివారిపాలెం మండలం 2 సెక్టార్ లో సీడీపీఓ సూచనల మేరకు కొండసముద్రం 2 అంగన్వాడీ సెంటర్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పిల్లలకి సాంటా తాత వేశాధారణ వేసి క్రీస్తు పుట్టుక గురించి క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత గురించి, క్రిస్మస్ ట్రీ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు శిరీష, శిరోమణి, ఆయా నయోమి పిల్లలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సేవలో మన్నేటి దంపతులు

విశాలాంధ్ర-ఉదయగిరి : తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టదళ పాద పద్మరాధన సేవలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి - శ్రీలక్ష్మి దంపతులు మంగళవారం పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి అష్టదళ పాద పద్మరాధన సేవలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మన్నేటి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానంలో నూతన పాలకవర్గం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో భక్తులు స్వామిని దర్శించుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని, కూటమి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# ముమ్మరంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర,-గుడ్లూరు : మండలంలోని పరకొండపాడు, పూరేటిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవి కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పంటలపై మాట్లాడుతూ ప్రస్తుతం రాళ్ళపాడు ప్రాజెక్టు ఆయకట్టు క్రింద నార్లు పోసి, నాట్లు వేసిన వారికి నీటి విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదు సరిపోతాయి. ప్రస్తుతం ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల విషయమై ఇంజన్ల ద్వారా నీటిని పంపు చేసి వదులుతున్నారు. అవి చివరి ప్రాంతాలు ఐనటువంటి పూరేటిపల్లి, దారకని పాడు, బసిరెడ్డిపాలెం, రాళ్ళపాడు, గుండ్లపాలెం, గుడ్లూరు ఆయకట్టుకు చేరేసరికి చాలా వ్యవధి పడుతుంది కావున ఇంకనూ నార్లు పోసికొని వరి నాట్లు వేయదలచిన రైతులు ఆలోచనను మార్చుకొని ప్రత్యామ్నాయ పంటలైనటువంటి ప్రత్తి పంటపై మొగ్గుచూపి అధిక మేలులు పొందగలరని రైతులకు మనవి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అనుమానిత గ్రామాలలో వరస దాడులు నిర్వహిస్తాం..

## ఎక్సైజ్ సహాయ సూపరింటెండెంట్ రమేష్ వెల్లడి

విశాలాంధ్ర - బిట్రగుంట: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాఅబ్కారీశాఖ ఉన్నతఅధికారుల ఆదేశాలమేరకు రాబోవుపండుగరోజులలో నాటు సారాతయారీ, రవాణా, అమ్మకాలు ఇతం ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరముల నియంత్రణకు దాడులు నిర్వహించి, మత్తుపదార్థముల వినియోగం వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కలిగించినట్లు నెల్లూరుఅసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జే.రమేష్ మంగళవారం బోగోలులో తెలిపాడు. బోగోలుమండలంలోని అనుమానిత గ్రామాలైన కప్పరాళ్ళతిప్ప, బోగోలు, చెంచు లక్ష్మీపురం, నాగులవరం, సోమేశ్వరపురంగ్రామాలలో గాలింపుచర్యలుచేపట్టామని, అవసరాన్నిబట్టిఆయాగ్రామాలలో వరుసదాడులు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహించనున్న నవోదయం 2 లోభాగంగా, ఆంధ్రప్రదేశ్ ను సంపూర్ణసారా రహితఆంధ్రప్రదేశ్ గామార్చేందుకు జనవరిమొదటివారంనుండి మూడుదశలుగాకార్యక్రమాలు నిర్వహిస్తామని, మొదటిగా సందేహాత్మకగ్రామాలలో గ్రామసభల ద్వారా అవగాహన కలిగించడం, పాతనేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, దశలవారీగా కాపుసారా నిర్మూలించడంవంటి కార్యక్రమాలుచేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జగదీశ్వర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శీనుబాబు, ఎస్ఐ కేవిఆర్ ఆంజనేయులు, బుచ్చిరెడ్డిపాలెం ఇంచార్జ్ సిఐ జలీల్ ఖాన్, కావలి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐ దేవిక, కోవూరు ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# హోలీ స్పిరిట్ ఒలీవా మినిస్ట్రీస్ ప్రార్ధన మందిరం ప్రారంభం

## సింగమనేనిపల్లెలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :వలేటివారిపాలెం మండలం సింగమనేనిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ముట్లూరి నతానియేలు ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన హోలీ స్పిరిట్ ఒలీవా మినిస్ట్రీస్ ప్రార్థన మందిరాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు పాల్గొన్నారు. క్యాండిల్స్ వెలిగించి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతికి చిహ్నమైన క్రిస్మస్ పండుగను క్రిస్టియన్ సోదరులందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తోట వెంకటేశ్వర్లు, బత్తిన మాల్యాద్రి, గోచిపాతల మోషే, కసుకుర్తి నవరత్నం, దువ్వూరి రమేష్, గౌడపేరు ప్రసాదరావు గౌడపేరు అనిల్ బాబు, కట్ట శ్రీనివాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా ఖచ్చితంగా నమోదు చేయించాలి

## పశువులకు వచ్చు సీజనల్ వ్యాధులనుండి అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కందుకూరురూరల్ : కందుకూరు మండలంలోని మోపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగినది వి రాము మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కారణంగా రైతులు వరి,మినుము,పొగాకు మిరప, ఇతర పంటలలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీసుకొని బయటకు పంపాలని తెలిపారు. వరిలో పైపాటుగా వేసే ఎరువులను వర్షాలు తగ్గిన తర్వాత అవసరాన్ని బట్టి వేసుకోవాలని, యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని, అవసరాన్ని బట్టి వేసుకోవాలన్నారు. మార్కెట్ లో యూరియా, డిఎపి బదులు నానో యూరియా నానో డి ఎ పి అందుబాటులో ఉన్నాయని, వీటిని పై పాటుగా పిచికారీ రూపంలో వాడుకోవచ్చని తెలిపారు. పొగాకు వేసే రైతులు రాబోయే రోజుల్లో పొగాకు మార్కెట్ తగ్గే అవకాశం ఉంది కావున పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని తెలియజేసారు, శనగ వేసే రైతులు వర్షాలు తగ్గిన తర్వాత అవసరాన్ని బట్టి, నేల ఆరిన తర్వాత విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి అని తెలిపారు. రబీలో పంట వేసిన అన్ని పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు, వరి పంటకు డిసెంబర్ 31లోపల ఎకరాకు 168.0 చొప్పున ప్రీమియం కట్టి భీమా చేయించుకోవాలని తెలిపారు. మాచవరం పశువైద్యాధికారి డాక్టర్ వై.చెన్నకేశవలు మాటాడుతూ వర్షాలు కారణంగా ఈ సీజన్లలో గేదెలలో పొదువు వాపు, కుందేటి వెర్రి వ్యాధి, కాలి పుండు వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ, కావున పశు పోషకాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బహు వార్షిక గడ్డి సాగు చేసే రైతులకు అర ఎకరాకు రూ.33000చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారి వి రాము రైతు సేవా కేంద్రం తరపున మార్క్ ఫెడ్ ద్వారా సరఫరా అయిన 12..0 మెట్రిక్ టన్నుల యూరియాను తనిఖీ చేసి రైతులకు పంపిణీ చేశారు. ఓగురు, కొండ ముడుసు పాలెం గ్రామాలకు కూడా యూరియా వస్తున్నట్లు తెలియ జేసారు. కావున ఇంకా యూరియా, ఇతర ఎరువులు కావాలసిన రైతులు మీ రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి మార్క్ ఫెడ్‌కి డబ్బులు చెల్లించి ఎరువులను తెప్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగు సూపర్ వైజర్ షేక్ ఖాసిం, మోపాడు వ్యవసాయ సహాయకులు ఈ.రమణయ్యపాల్గొన్నారు.

# పోలినేనిపాలెంలో వీధిదీపాలకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :ఇటీవల కురిసిన వర్షాలకు వీధిలైట్లు మరమ్మతులకు గురై రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఈ సమస్యను గ్రామస్తులు గ్రామ సర్పంచ్అనుమోలు అమరేశ్వరి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ వీదిదీపాలు మరమ్మత్తులు చేయించారు. సమస్యను పరిష్కారం చేసినందుకు గ్రామస్తులు సర్పంచ్ కు అభినందనలు తెలియజేశారు.

# అమిత్‌షాను వెంటనేమంత్రివర్గం నుంచి తొలగించాలి- సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్‌ను అగౌరపరుస్తూ మాట్లాడటం పై బిఎస్పి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సమితి కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి ఆ పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కాక సహకారాన్ని కూడా అందిస్తోందని తక్షణం అమిత్ షాను మంత్రిపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్నిదూషించినందుకు భారతదేశ ప్రజానీకానికి బహిరంగంగా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామ రెవెన్యూ కార్యదర్శుల అధ్యక్షులు పోలయ్య

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలోని గ్రామ రెవెన్యూ కార్యదర్శి అధ్యక్షులుగా ముత్తుకూరు మూడు సచివాలయం గ్రామ రెవెన్యూ కార్యదర్శి పోలయ్య ఎంపికైనట్టు కమిటీ సభ్యులు నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన మండల గ్రామ రెవెన్యూ కార్యదర్శి సమావేశంలో మండలంలో సీనియర్ గ్రామ రెవెన్యూ కార్యదర్శి అయిన పోలయ్య గతంలో జరిగిన కమిటీ ఎన్నికల్లో కూడా అధ్యక్షులుగా ఉన్నారు. అలాగే ఈ దఫా జరిగిన ఎన్నికల్లో కూడా ఆయనే తమ కమిటీ అధ్యక్షులుగా ఉండాలని కార్యదర్శులందరూ ఆమోదించడంతో ఆయన తిరిగి రెండవసారి మండల గ్రామ రెవెన్యూ కార్యదర్శిల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బ్రహ్మ దేవం 1 సచివాలయ కార్యదర్శి ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా తాళ్లపూడి గ్రామ రెవెన్యూ అధికారి పవన్, ఉపాధ్యక్షులుగా మల్లూరు గ్రామ రెవెన్యూ అధికారిసురేష్, కోశాధికారిగా ముత్తుకూరు 2 సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి స్పందన, ఎంపిక కాగా, పదిమంది గ్రామ రెవెన్యూ కార్యదర్శిలందరూ కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్టు తెలిపారు.

# టిఆర్ఆర్ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలనూతన ప్రిన్సిపాల్‌గా షేక్ నాగూర్ వలి నియమితులైనారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) గుంటూరులో ఉర్దూ జూనియర్ అధ్యాపకునిగా పనిచేస్తూ పదోన్నతి మీద కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులైనారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ప్రిన్సిపాల్ గా పనిచేసిన ఓరుగంటి వెంకటేశ్వరరావు నుండి నూతన ప్రిన్సిపాల్ షేక్.నాగూర్ వలికి బాధ్యతలు అప్పగించారు.